క్లుప్తంగా

రూ.561 కోట్లతో సూళ్లూరు పేట అభివృద్ధి

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మున్సిపాలిటీలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.561 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, సంక్షేమ పథకాల కింద రూ.305 కోట్లు అందజేశామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన ఆదివారం సూళ్లూరుపేటలోని బాపూజీ వీధి, పాండురంగస్వామి ఆలయం వీధి, పార్కువీధి, కచ్చేరి వీధి, జీఎన్‌టీ రోడ్డు, గాండ్ల వీధిలో ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారని గుర్తు చేశారు. ముఖ్యంగా రైతుల చుక్కల భూముల సమస్య పరిష్కరించారని, అసైన్‌మెంట్ భూములకు పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. పుట్టి ధాన్యాన్ని రూ.22 వేల నుంచి రూ.24 వేలకు పెంచినట్టు వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలను ఏమాత్రం పట్టించుకోని టీడీపీ నాయకులు ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని, అదే విధంగా సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు వేనాటి రామచంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పోలూరు పద్మ మిల్టన్, చిన్ని సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్లు తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పర్వతరెడ్డి కవితా తదితరులు పాల్గొన్నారు.

కలిమిలిపై సస్పెన్షన్ ఎత్తివేత

వెంకటగిరి(సైదాపురం): వెంకటగిరి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. క్రమశిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు సస్పెషన్ ఎత్తివేస్తున్నట్లు తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమం



ప్రచారం చేస్తున్న నాయకులు

సైదాపురం: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఆయన ఆదివారం సచివాలయ కన్వీనర్ చెమిర్తి శ్రీనివాసులురాజు ఆధ్వర్యంలో పాలూరు పంచాయతీలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్నకు లభిస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దాడులు చేయించాయన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీగా గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీటీసీ ముప్పాళ్ల బువ్వరాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె.మోహన్‌రావు, మండల నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, సర్పంచ్ తలమాల వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



ప్రచారం చేస్తున్న పేచీరాజ్, మల్లిరెడ్డి

వెంకటగిరి(సైదాపురం): సీఎం జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వెంకటగిరిలోని మున్సిపల్ కౌన్సిలర్లు పేర్నేటి సుబ్బారావు, మాడా జానకిరామయ్య, వైఎస్సార్ సీపీ యువజన నాయకులు తంగా పేచీరాజ్, మల్లిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, షేక్ వహిదా తెలిపారు. వారు ఆదివారం మున్సిపాలిటీలోని 1, 6, 7, 8, 19 వార్డుల్లో ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అప్పిన కాంతారావు, కూనా మల్లికార్జున్, మేకల శ్రీనివాసులు, వలికల కృష్ణయ్య, చెంజి ప్రసాద్‌రెడ్డి, బాలాజీ, పరమేశ్వరయ్య చంద్రశేఖర్, పార్వతమ్మ, సుకుమార్, ఖలీల్, శివ, గురువారెడ్డి, రాజారెడ్డి, శంకర్‌రెడ్డి, ఆంజనేయులు, ఆనంద్, కళ్యాణ్, శంకర్, ఏఎంసీ చైర్మన్ జలగం కామక్షి, నారి సురే, మేరిగ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల పార్టీ వైఎస్సార్ సీపీ

గూడూరు రూరల్: పేదల పార్టీ వైఎస్సార్ సీపీని మరోసారి ఆశీర్వదించాలని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన ఆదివారం గూడూరు 8వ వార్డులోని పీఎస్సార్ పార్కు, చేపల మార్కెట్, మాయాబజార్, అశోక్ నగర్, చెన్న కేశవస్వామి ఆలయం వీధి, చిన్న మసీదు వీధి ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, క్రిష్ణప్రసాద్‌రెడ్డి, గోపీయాదవ్, పెంచల్ రెడ్డి, ఉదయకుమార్, శివ, హర్ష, అశోక్‌రెడ్డి, పూర్ణచంద్ర, వార్డు ఇన్‌చార్జ్‌లు బానుప్రకాష్, గోపీక్రిష్ణ, శ్రీనాథ్, మురళి పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేకే దాడి



పి. సంపత్ కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి

వెంకటగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబు నాయుడు రాళ్ల దాడికి పాల్పడుతున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు ఆరోపించారు. ఆయన ఆదివారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొలేకనే చంద్రబాబు నాయుడు ఇటువంటి నీచమైన ఘటనలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధిచెబుతారని మండిపడ్డారు. జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, రూరల్ నాయకులు పంజాం ధనుంజయ, సోమా గోపాలకృష్ణ, మల్లిరెడ్డి, కళ్లు సతీష్‌కుమార్, సుబ్బారావు, వలికల కృష్ణయ్య, నిడిగంటి వెంకటయ్య, జగదీష్, సురేష్, నాగభూషణం, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను అడ్డుకోవాలనే కుట్ర

కోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సిద్ధం సభలు, బస్సుయాత్రకు వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బస్సు యాత్రను అడ్డుకోవాలనే జగనన్నపై దాడులకు తెగబడ్డారని పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదం ఉన్న జగనన్నను ఎవరూ ఏమీ చేయలేరని తెలిపారు.

దాడి హేయమైన చర్య

చిల్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యద్దల మధుసూదన్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆయన ఆదివారం చిల్లకూరులో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఆయనకు ప్రజల నుంచి వస్తునన ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దాడులకు దిగుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సీఎం త్వరగా ఆరోగ్యం కుదటపడి బస్సు యాత్రను కొనసాగించే ధైర్యం ఇవ్వాలని భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు.



నాయుడుపేట : సీఎం జగనన్నపై జరిగిన దాడిని ఖండిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య, నాయకులు

రాపూరులో నిరసన ప్రదర్శన

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి ప్రతిపక్షాల కుట్రేనని జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి అన్నారు. సీఎంపై దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆదివారం మౌన ప్రదర్శన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో ప్రతిపక్షాలు ఇలాంటి దాడులకు పాల్పడున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ బాషా, మురళీమోహన్‌రెడ్డి, అల్తాఫ్, పిచ్చిరెడ్డి, వెంకటసుబ్బయ్య, మస్తాన్, బాబు, జయరామయ్య, శివయ్య, ఘని, గౌస్‌పీర్, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

నాయుడుపేట టౌన్: ఎన్నికల్లో ఓటమి భయంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ మూకలు రాళ్ల దాడి చేసినట్టు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆరోపించారు. సీఎం జగన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఆయన ఆదివారం నాయకులతో కలిసి నాయుడుపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదన్నారు. రాష్ట్రంలో సీఎం చేపట్టిన మేమంతా సిద్ధం సభలు, బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తోందన్నారు. జగన్ ఉంటే ఏమీ చేయలేమన్న ఉద్దేశంతో చంద్రబాబునాయుడు, ఆయన తోకపార్టీలు హత్యాయత్నం చేసినట్టు దుయ్యబట్టారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవ రెడ్డి, ఒట్టురు కిషోర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హింస ప్రవృత్తి విడనాడాలి

వెంకటగిరి(సైదాపురం): హింసా ప్రవృత్తిని విడనాడి శాంతియుతంగా రాజకీయాలు చేయాలని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర కోరారు. ఆయన ఆదివారం వెంకటగిరిలోని రాజా ప్యాలెస్‌లో ప్రజాదర్బార్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదన్నారు. సీఎంపై జరిగిన రాళ్ల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సర్వజ్ఞకుమార యాచేంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల వద్దకు వెళ్లిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడులు చేయించడం దుర్మార్గపు చర్యన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు పద్ధతి మార్చుకుని నీతివంతమైన రాజకీయాలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ నారాయణ, నీలకంఠం, ఆవుల వెంకటేశ్వర్లు, కావేరి పాకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాపూరులో నల్లబ్యాడ్జీలతో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

గూడూరు రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరగ మురళీధర్ తెలిపారు. ఆయన ఆదివారం విందూరులో నాయకులతో కలిసి నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ జగన్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కుట్రలకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు. దాడి చేయించడమే కాకుండా భద్రతా వైఫల్యమని భద్రతా సిబ్బందిపై నెపం మోపడం తగదన్నారు. కార్యక్రమంలో యద్దల నరేంద్రరెడ్డి, ఎంపీపీ గురవయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, క్రిష్టారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, దయాకర్, చంద్రమోహన్, రెడ్డి, ఫణీంద్రరెడ్డి, దయాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఆదేవిధంగా గూడూరులోని టవర క్లాక్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన తెలిపారు. పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, దగ్గోలు సురేంద్ర బాబు, బట్టా గోపీయాదవ్, అన్నం మురళీ, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో ముస్లింల నిరసన

సీఎంపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ముస్లిం నాయకులు కోరారు. వారు సనత్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్, బాబు, జహీర్, అల్తాఫ్, రఫీ, మస్తాన్, అర్షద్, జలీల్, ఇమ్రాన్ సయ్యద్, పండు పాల్గొన్నారు.

జగన్‌ను హత్య చేయాలనే దాడి

సూళ్లూరుపేట: అత్యంత ప్రజాదరణను చూసి తట్టుకోలేక హతమార్చాలనే ఉద్దేశంతో జగన్‌పై ప్రతిపక్ష పార్టీల నాయకులు రాళ్లతో దాడి చేయించారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆరోపించారు. దాడిని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేశారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ నుంచి జీఎన్‌టీ రోడ్డు మీదుగా పాండురంగస్వామి ఆలయ వీధి వరకు సాగింది. ఎమ్మెల్యేమాట్లాడుతూ గతంలో ప్రజా సంకల్పయాత్ర సమయంలో విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో కత్తితో దాడి చేయించారని, ఇప్పుడు రాళ్ల దాడులకు దిగారని అన్నారు. దాడిలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ హస్తం వుందనే అనుమానాలు వున్నాయని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, దేవుడి దయ వున్నంత కాలం జగనన్నను ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. చంద్రబాబు ఇకనైనా ఇలాంటి కుట్ర రాజకీయాలు మానుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దువ్వూరు బాలచంద్రారెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, స్వామిరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, వేనాటి సుమంత్‌రెడ్డి, పర్వత రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అత్తివరం గోపాల్‌రెడ్డి, ఆర్ముగం, రఘు, సుందరం రెడ్డి, మారంరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కుట్రలు ఎన్ని చేసినా మళ్లీ జగనన్నే సీఎం

పెళ్లకూరు: టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు చేసినా ఎన్నికల్లో విజయం సాధించి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, ఎస్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం పుల్లూరులోని తన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని టీడీపీ, జనసేన పార్టీలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడడం పిరికిపందల చర్య అన్నారు. వారికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శంకరరెడ్డి, సునీల్, గిరి పాల్గొన్నారు.





గూడూరు రూరల్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, వెంకటగిరి : మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మంచిని చూసి ఆదరించండి

- నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి
- దాచూరులో ప్రచారం

కలువాయి: 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాం. నవరత్నాల పథకాల కింద కులమతాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందించాం. చేసిన మంచిన గుర్తించి ఎన్నికల్లో ఆశీర్వదించండి అని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కోరారు. ఆయన ఆదివారం దాచూరు, ముక్కుతిప్ప, కమ్మపాళెం, పెరంకొండ, దాసరిపల్లి, వెరుబొట్లపల్లి, యదనపర్తి, కేశమనేనిపల్లి, తిరుమలపాడు, పర్లకొండ, చీపినాపి, చింతలాత్మకూరులో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జగనన్నపై చూపే అభిమానం తాను ప్రత్యక్షంగా గమనించానన్నారు. ప్రజాస్పందనతో బెంబేలెత్తిన చంద్రబాబు నెలరోజుల ముందు జరగాల్సిన ఎన్నికలను చివరి విడతలో జరిగే విధంగా చేశారన్నారు. జగనన్న సిద్ధం పేరుతో బస్సు యాత్రను ప్రారంభించారన్నారు. ఈ యాత్రకు స్వచ్ఛందంగా తరలివచ్చే జనసముద్రాన్ని చూసి ఓర్వలేక ఇంటి వద్దకు వెళ్లి అవ్వాతాతలకు పింఛను పంపిణీ చేసే వలంటీర్ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నారని అన్నారు. ఇప్పుడు దాడులు చేసి యాత్రను అడ్డుకునేందుకు ప్రయతిన్ంచారని దుయ్యబట్టారు. ఎన్ని చేసినా ప్రజలు జగనన్న వైపే ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో పర్యటనకు వచ్చిన రామ్‌కుమార్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించి పూలవర్షంలో ముంచెత్తారు. మహిళలు హారతులిచ్చి వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. ముక్కుతిప్పలో మహిళల సమస్యలు విని వారికి హామీ ఇచ్చారు. వెరుబొట్లపల్లిలో యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు దుంపా రమాదేవి, పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసి పవన్, పెరంకొండ సర్పంచ్ డొంకల వెంకటరత్నం, నాయకులు దుంపా రామచంద్రారెడ్డి, దుంపా శివారెడ్డి, దుంపా హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





రామ్‌కుమార్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు, దాచూరు రోడ్‌షోలో నేతలు, కార్యకర్తలు

నిరంతరం మీ సేవకుడిలా పనిచేస్తా



మిట్టాత్మకూరులో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిన గుర్తించి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే సేవకుడిలా పనిచేస్తానని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన ఆదివారం విందూరు, సంతదాసుపల్లి, రామలింగాపురం, మిట్టాత్మకూరు, ఈదలపల్లి, పగడాలపల్లి, చెంబడిపాళెం, కంద్రిగ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ నగర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తూ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారని, అవి అలాగే కొనసాగాలంటే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ ఊటూకూరు యామిని, ఎంపీపీ బూదూరు గురవయ్య, యద్దల నరేంద్రరెడ్డి, మండల కన్వీనర్ మల్లు విజయకుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మజ, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, సర్పంచ్‌లు మస్తానయ్య, పెంచలయ్య, యల్లా శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణారెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రమోహన్‌యాదవ్, అబ్దుల్లా, శంకరరెడ్డి, సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

నాయుడుపేట టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. నాయుడుపేట పాత బస్టాండు వద్ద ఆదివారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితోనే సీఎం వైఎస్.జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,బైనా మల్లికార్జున రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవ రెడ్డి, కిషోర్ యాదవ్, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరింభాయి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలువురు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ కౌంటర్ వద్ద రైల్వే అధికారులు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడా రు. అంబేడ్కర్ జయంతిని ఆదివారం జరుపుకున్నారు. చిల్లకూరులోని అంబేడ్కర్ విగ్రహానికి గ్రామ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంకులపాటూరులో బీఎస్పీ నాయకులు, చింతవరంలో గోను జయరామయ్య, బల్లవోలులో తూపిలి గోపాల్, ఏరూరులో కేఎన్‌పీఎస్ నాయకులు, ఎస్సీ ఉద్యోగులు నివాళులర్పించారు.

కోటలో..

కోట: అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని దళితులు, బహుజన సంఘాల నాయకులు తెలిపారు. కోట ఆర్టీసీ సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ చిత్రపటంతో యువత ర్యాలీ చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు. చిట్టేడులోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో గూడూరు ఏఎస్‌డబ్ల్యూఓ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌డబ్ల్యూఓ రవి పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: అంబేడ్కర్ జయింతిని ఆదివారం వాకాడు, బాలిరెడ్డిపాళెం, బుర్లవారిపాళెం, తూపిలి, కల్లూరు కొత్తపాళెం, వాలమేడు, వైట్‌కుప్పం తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. అలాగే పలుచోట్ల రక్తదానం, ఫల సరుకుల పంపిణీ చేశారు. బాలిరెడ్డిపాళెంలో తిరుమలశెట్టి సునీత కుటుంబానికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో నెలకు సరిపడా ఫల సరుకులు అందజేశారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: మండలంలోని ఏకొల్లు, డీవీ సత్రం, కుప్పారెడ్డిపాళెం, శ్రీధనమల్లి, అక్కరపాక, కేపీవీ కండ్రిగ తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. డీవీ సత్రంలోని కూడలి వద్ద యువత అన్నదానం చేశారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్: వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఆదివారం బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. దొంతుబాల, కౌన్సిలర్ సుబ్బారావు, గోపాలకృష్ణ, నాయకులు వలికల కృష్ణయ్య, పంజాం ధనంజయ్య, మల్లిరెడ్డి, మేకల శ్రీనివాసులు, ప్రసాద్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంకటగిరిలోని త్రిభువని సెంటర్ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞకుమార యాచేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. దంపెట్ల రామకృష్ణ, మార్పు సంస్థ అధ్యక్షుడు పవన్, 4వ వార్డు కౌన్సిలర్ నారాయణ, జలగం కామాక్షి, ఆవుల వెంకటేశ్వర్లు, కావేరిపాకం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లిపాటి రవి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కలువాయి: యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం దాచూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కలువాయి జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు దుంపా రమాదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, నాయకులు దుంపా రామచంద్రారెడ్డి, శివారెడ్డి, హరిరెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ ఇండియా మిషన్ కలువాయి మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





కలువాయి: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, నాయుడుపేట: అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, నాయకులు

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్: బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం సూళ్లూరుపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జెట్టి వేణు పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలో ఆదివారం బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ ప్రసాద్‌రావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు, తిరుపాలు, జాకబ్, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట: బీఆర్ అంబేడ్కర్ జయంతిని అంబేడ్కర్ ధర్మపోరాట సమితి (ఏడీపీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యరబోతు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఆవుల ప్రసాదరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ల చిన్న ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

బాలాయపల్లిలో..

బాలాయపల్లి(సైదాపురం): బాలాయపల్లి మండలంలోని పిగిలాం గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ జయంతిని యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



రాపూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

రాపూరు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ నాయకుడు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి కోరారు. వారు ఆదివారం రాపూరులో వాటర్ ట్యాంక్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి పార్లమెంటు మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ బాష, నాయకులు గుండు రాఘవయ్య, మురళీ మోహన్‌రెడ్డి, అల్తాఫ్, ప్రకాష్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ఘని, గౌరమ్మ, ఆరీఫా, వెంకటసుబ్బయ్య, మోసెస్, గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి

వెంకటగిరి రూరల్/సూళ్లూరుపేట రూరల్/కోట/రాపూరు: అగ్నిప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. అలాగే సూళ్లూరుపేట అగ్నిమాపక శాఖ అధికారి రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ ఫైర్ ఫైటర్స్‌డే సందర్భంగా ఆదివారం సూళ్లూరుపేట అగ్ని మాపక కార్యాలయంలో అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. కోట అగ్నిమాపక కేంద్రంలో విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రాపూరు అగ్నిమాపక కార్యాలయం వద్ద అగ్నిమాపక అధికారి కుప్పయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి నివాళులర్పించారు.